బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

● జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన

కుత్బుల్లాపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, శంకరయ్య, జగద్గిరిగుట్ట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారి సొంత పూచీకత్తులపై విడుదల చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



బేగంపేటకు చెందిన గంశత్‌రౌత్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న బండి రమేష్

బాలానగర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా ఉంటుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బేగంపేటకు చెందిన గంశత్‌రౌత్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 60,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుశుక్రవారం బాలానగర్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, పుష్పమ్మ, అస్లాం, అరుణ్, పర్వేజ్ పాల్గొన్నారు.

కర్క నాగరాజుకు సన్మానం



కర్కనాగరాజును సత్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

బాలానగర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా నియమితుడైన కర్కనాగరాజును పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు శేఖర్‌గౌడ్, జిల్లా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు నర్సింహ్మయాదవ్ ఆధ్వర్యంలో నాగరాజును తమ కార్యాలయానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వెంకట్, శ్రీనివాస్, చక్రవర్తి, జగన్, మహేష్, రమేష్, పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానపూరి కాలనీలో పూడికతీత పనులు



విజ్ఞాన్‌పూరి కాలనీలో మురుగునీటి ఇబ్బందులు తొలగిస్తున్న కూకట్‌పల్లి జలమండలి సిబ్బంది

కూకట్‌పల్లి, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి'లో గురువారం ప్రచురితమైన 'రోడ్లపైన పారుతున్న మురుగు' కథనంతో జలమండలి అధికారులు స్పందించారు. కూకట్‌పల్లి పరిధిలోని విజ్ఞాన్‌పురి కాలనీలో రోడ్లపై నిలిచి ఉన్న మురుగునీటిని పూర్తిగా తొలగించారు. మ్యాన్‌హోల్‌లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తీసివేసి పైప్‌లైన్‌లో నీరు సాఫీగా వెళ్లేలా చేయడంతో రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.18, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.50, క్యారెట్ రూ.18, గోబీ పువ్వు రూ.18, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.55, గోరు చిక్కుడు రూ.40, బీట్‌రూట్ రూ.17, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.21, కీర రూ.13, దోసకాయ రూ.18, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.15, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.24, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.45, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.25, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.6-8, పచ్చిబఠాణి రూ.45, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.160, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.140, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.75, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.40, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ వేడుకలు



జెండా దిమ్మె ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండాను ఎగరేసిన జనసైనికులు

అల్లాపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ సీనియర్ నేత, దుట్ట రవీంద్రనాథ్ తెలిపిన ఓ ప్రకటనలో మూసాపేట్ డివిజన్ మోతీనగర్ చౌరస్తాలోని పలువురు ప్రముఖుల విగ్రహాలకు పూలమాలలు వేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. అల్లాపేర్‌లోని గాయత్రీనగర్ గాంధీ విగ్రహం వద్ద జెండా దిమ్మె నెలకొల్పడం దాకా కొనసాగాయని వారు తెలిపారు. కబీర్ నగర్, భరత్ నగర్‌లలో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించామని, అల్పాహార వితరణ, జనసేన పార్టీ నేతల, వీరమహిళలకు సన్మానాలు చేశారు. కార్యక్రమాలలో కూకట్‌పల్లి నియోజకవర్గపు జనసేన పార్టీ నాయకులు, వీరవనితలు, మునిసిపల్ కార్మికులు, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి). జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఆ పార్టీ నాయకులు మూసాపేట్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఆవరణలో అల్పాహారం పంపిణీ చేశారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జనసేన పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొల్లా శంకర్, సత్యసాయి, అడబాల షణ్ముక, బలిజేపల్లి శంకర్‌రావు, పులగం సుబ్బ తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో విద్యార్థినుల సందడి



వి.రామారావు నగర్‌లో రంగుల్లో మునిగి తేలిన కాలనీవాసులు



కూకట్‌పల్లి పాపిరెడ్డినగర్‌లో ...

ఘనంగా హోలీ పండుగ

కూకట్‌పల్లి జోన్‌బృందం, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో ఉన్న ప్రజలు హోలీ పండుగను శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు, యువత కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ఉత్సాహంగా గడిపారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సందడి చేశారు. అపార్ట్‌మెంట్‌లలో డీజేలు పెట్టుకుని రెయిన్ డ్యాన్స్‌లు చేశారు. గురువారం రాత్రి కామదహనం చేశారు.



కూకట్‌పల్లి మూసాపేటలో మహావీర్ భక్తమండలి వద్ద వేడుకల్లో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కేపీహెచ్‌బీకాలనీలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాంతారావు ...



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో పారిశుధ్య కార్మికులతో ఫిలిం సెన్సార్‌బోర్డు మెంబర్ బసవోజు రేవ



యువకులు, చిన్నారుల హోలీ సంబరాలు



మలేషియన్‌టౌన్‌షిప్‌లో హోలీ సంబరాలు



కేపీహెచ్‌బీలో చిన్నారుల కేరింతలు



ఫతేనగర్‌లో బీజేపీ నాయకులు, మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణాగౌడ్ తదితరులు

ఆలోచన అదిరే..!





అస్‌బెస్టాస్ కాలనీలో చెత్తవేయకుండా రంగవల్లులు వేసిన కూకట్‌పల్లి పారిశుధ్య సిబ్బంది

● పరిసరాల్లో చెత్తపారబోతకు ముగ్గుతో చెక్

● సత్ఫలితాలతో అధికారుల్లో హుషారు

కూకట్‌పల్లి, మార్చి 14(ఆంధ్రజ్యోతి): జనం తమ ఇళ్లలోని చెత్తను ఏర్పాటు చేసిన డబ్బాల్లో మాత్రమే వేయాలి.. దాని చుట్టూ ఉన్న ప్రాంతాలు శుభ్రంగా, స్వచ్ఛతతో కళకళలాడాలి అని అధికారులు భావించారు. ఎట్టకేలకు ముగ్గు ఐడియా తట్టింది.. కేవలం డబ్బాల్లో చెత్త వేసేలా దాని చుట్టుపక్కల ఉన్న పరిసరాల్లో రంగవల్లులను తీర్చిదిద్దుతున్నారు. ఆపై సత్ఫలితాలను సాధిస్తున్నారు. దీనికి ఈ ఘటనలే నిదర్శనం...

- వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ దీనబంధూ కాలనీలో ఉన్న నాలా పక్కన సీసీ కెమెరా బిగించారు. ఆపై రోడ్లపై చెత్త వేయరాదంటూ మైక్ బిగించారు. ఈ ప్రాంతంలో కొంతమేర ప్రజలలో అవగాహన కల్పించారు. దీంతో సత్ఫలితం వచ్చింది.
- ఈసారి కూకట్‌పల్లి డివిజన్ అస్‌బెస్టాస్‌కాలనీలో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రం చేస్తూ అదే ప్రాంతంలో రంగవల్లులు అందగా వేస్తున్నారు. దానిపై చెత్త పారబోయకుండా అక్కడ ఏర్పాటు చేసిన చెత్త డబ్బాలోనే ప్రజలు వేస్తున్నారు.

పూర్తి అవగాహన కల్పిస్తాం

మార్పు అనేది ఒక్కసారిగా రాదు... మేము కూడా చెత్త తరలింపుపై పూర్తి అవగాహన కల్పిస్తాం. రోడ్లపై చెత్త వేయడం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తాం. ప్రతీఒక్కరు చెత్తను చెత్తవాహనాల్లో వేసేలా చర్యలు తీసుకుంటాం. కూకట్‌పల్లి సర్కిల్ ఎల్లమ్మబండలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం

- శ్రీనివాసరావు, కూకట్‌పల్లి శానిటేషన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

చైన్‌స్నాచర్ అరెస్ట్

● వివరాలను వెల్లడించిన డీసీపీ సురేష్ కుమార్



వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్

హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో ఇంటిముందు వాకిలి ఊడుస్తున్న మహిళను మంచినీళ్లు అడిగి వెనుక నుంచి వెళ్లి గొలుసు చోరీకి పాల్పడిన కేసులో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఉప్పు సాయితేజ (26) మెకానికల్ డిప్లమా చదివి నగరానికి వచ్చి కేపీహెచ్‌బీ కాలనీలో రూమ్‌లో నివాసం ఉంటున్నాడు. గతంలో ఓ ఆటోమొబైల్ కంపెనీలో పనిచేస్తూ వచ్చే జీతం తన విలాసాలకు సరిపోక పోవడంతో మానేసి ర్యాపిడ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్ పథకం వేశాడు. ఈనెల 12న ఉదయం కేపీహెచ్‌బీ కాలనీలో ఓ చోట బైక్ పార్కు చేశాడు. మంకీ క్యాప్ ధరించి రెక్కీ నిర్వహిస్తూ అంజలి అనే మహిళ వాకిలి ఊడుస్తుండగా ఆమె దగ్గరకు వెళ్లి అడ్రస్ కోసం వెతుకుతున్నా, దాహంగా ఉందని నీళ్లు అడిగాడు. నీళ్లు తెచ్చేందుకు లోపలికి వెళ్లిన ఆమె వెనకాలే వెళ్లి మెడలోని చైన్ తెంచుకొని పరుగెత్తి తన బైక్‌లో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు విజయవాడకు పారిపోయినట్లు పోలీసులు గుర్తించి అక్కడికి వెళ్లి సాయి తేజను అదుపులోకి తీసుకుని అతడి వద్ద తులం బంగారం, ద్విచక్రవాహనం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నాడు. అతడిని రిమాండ్‌కు తరలిస్తున్నామని డీసీపీ తెలిపారు. కేసును 48గంటలో ఛేదించిన కానిస్టేబుళ్లకు డీసీపీ రివార్డులు అందజేశారు.

ఉండేది గేటెడ్ కమ్యూనిటీలో.. అమ్మేది గంజాయి..!

● ముంబయి నుంచి నగరానికి కుష్ గంజాయి తీసుకొచ్చి అమ్మకాలు

● ఇద్దరు అమ్మకం దారులు.. నలుగురు కొనుగోలుదారుల అరెస్ట్

హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): ఈజీగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ముంబయి నుంచి నగరానికి వచ్చాడు అశిష్‌కుమార్. గంజాయి అమ్ముతూ నగరంలో ఒకసారి పట్టుబడి బెయిల్ పై విడుదలయ్యాడు. కుటుంబంతో కలిసిఉంటే మారుతాడని భావించిన తల్లిదండ్రులు ముంబయి నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చి అతనితో కలిసి ఉంటున్నా అతని ప్రవర్తన మారలేదు. తీరు మార్చుకోకుండా తిరిగి అదే బాటపట్టి గంజాయి సేవించడంతో పాటు అమ్మకాన్నే వృత్తిగా ఎంచుకున్నాడు. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో పేరొందిన గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటూ గంజాయి కావాల్సిన వాళ్లను అక్కడికే పిలుచుకుని అమ్మకాలు సాగిస్తున్నాడు. ముంబయిలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై మౌనికారెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. తెలుసుకున్న ఆశిష్‌కుమార్(29), కట్టెంపూడి సాత్విక్(20)లు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ఒక జ్యూట్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో భద్రపరిచిన కుష్ గంజాయిని డబ్బాలో గంజాయి అమ్మకం ద్వారా వచ్చిన రూ.7500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆశిష్‌కుమార్‌ను పోలీసులను విచారించగా అతడికి గంజాయి సేవించే అలవాటు ఉందని, దాని కోసం ముంబయ్‌లో అమ్మేవారితో సంబంధాలు ఉండటంతో గంజాయి విక్రయాలు చేస్తూ, నగరంలో ఒకసారి పట్టుబడి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అశిష్ భవిష్యత్ కోసం కుటుంబం హైదరాబాద్ వచ్చి కేపీహెచ్‌బీలో ఉంటున్నారు. ఈనెల 10న తన స్నేహితుడు సాత్విక్‌ను ముంబయ్‌కు పంపి 260 గ్రాముల కుష్ గంజాయి, 1100 గ్రాముల గంజాయి తెప్పించాడు. దాన్ని చిన్నచిన్న ప్యాకెట్లుగా మార్చి గురువారం తెలిసిన కొంతమంది యువకులకు అమ్మేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అశిష్, సాత్విక్‌ను అదుపులోకి తీసుకున్న సమయంలో గంజాయి కొనేందుకు పెరాల రాహుల్, పెరల ప్రత్యూష్, అబ్రార్‌ఖాన్, జైబుడ్డేలే అక్కడకు రాగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 260గ్రాముల కుష్ గంజాయి. 1100గ్రాముల గంజాయి, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● డ్రగ్స్‌పై ఉక్కుపాదం: ఏసీపీ

గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అమ్మేవారు చట్టం నుంచి తప్పించుకోలేరని, వీటిని వినియోగించేవారిపై నిత్యం నిఘా ఉంటుందని, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇప్పుడు దొరికిన కుష్ గంజాయి అమెరికా నుండి దిగుమతి చేసుకుని మరీ అమ్మకాలు చేస్తున్నారన్నారు. దీని విలువ మామూలు గంజాయి కంటే చాలా ఎక్కువగా ఉంటుందని, కుష్ గంజాయి గ్రాము రూ.3000పైనే ఉంటుందని, పట్టుబడిన గంజాయి విలువ రూ.10లక్షలు ఉండవచ్చునని ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిషాకు చెందిన ప్రకాష్ సాహు(25) మూడేళ్ల క్రితం వలస వచ్చి మేడ్చల్ దేవరయంజాల గ్రామం మల్లన్న కాలనీలో ఉంటూ కూలీపని చేసుకుంటున్నాడు. శుక్రవారం సాయంత్రం మల్లన్నకాలనీ నుంచి మేడ్చల్‌కు టీవీఎస్‌పై వెళుతుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తల, శరీర అవయవాలకు బలంగా గాయాలవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మియాపూర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్, మాధవనగర్‌కు చెందిన రాఘవేందర్‌రావు (60), భార్య విజయలక్ష్మితో కలిసి దీప్తిశ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. వీరి కుమార్తెలు కాలనీలో విజయ స్వగృహఫుడ్స్ నిర్వహిస్తారు. ఈ క్రమంలో రాఘవేందర్‌రావు మనుమడి పుట్టిన రోజు కావడంతో సాయంత్రం వేడుకల కోసం కుటుంబ సభ్యులు మధ్యాహ్నం షాపింగ్‌కు వెళ్లారు. రాఘవేందర్‌రావును రమ్మనికోరగా తాను రాను.. ఇంట్లోనే ఉంటానన్నాడు. సాయంత్రం సమయంలో కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా బెడ్‌రూమ్‌లో లోపలి డోర్ వేసివుంది. ఎంతకీ తలుపు తీయకపోవడంతో కిటికీలో నుంచి చూడగా రాఘవేందర్‌రావు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే వారు తలుపులు బద్దలుకొట్టి చూడగా అప్పటికే మృతిచెంది ఉన్నాడు. వెంటనే మియాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లిఫ్టు గుంతలో పడి ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

మియాపూర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో నిర్మాణంలో ఉన్న భవనం లిఫ్టు గుంతలో పడి ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్ర గాయాలతో చికిత్సపొందుతున్న ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురేందర్ (36), కిషన్ (20) మియాపూర్ న్యూహఫీజ్‌పేటలోని ప్రేమ్‌నగర్‌లో నిర్మాణంలో భవనంలో వెంకటేష్ మేస్త్రీ వద్ద పనిచేస్తున్నారు. వీరితో పాటు రామ్‌శంకర్, మహేష్, భరత్ కూడా పనిచేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న భవనం మొదటి అంతస్తులో వారు నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి సమయంలో ప్రమా దవశాత్తు మొదటి అంతస్తు నుంచి భవనం లిఫ్టు గుంతలో సురేందర్, కిషన్‌లు పడిపోయారు. సురేందర్ తీవ్ర గాయాలతో కదలలేని స్థితిలో ఉండగా, కిషన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్నేహితులు వీరిని కొండాపూర్‌లోని జిల్లా ఆస్పత్రికి తరలించగా, వైద్యులు సురేందర్ మృతిచెందాడని తెలిపారు. కిషన్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మద్యం మత్తులో గొడవపడి లిఫ్టు గుంతలో పడి మృతిచెందాడా? లేదా ప్రమాదవశాత్తు మృతిచెందాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం



రెస్టారెంట్‌లో ఎగసి పడుతున్న మంటలు

హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని ఓ రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గురువారం అర్ధరాత్రి వివేకానందనగర్‌లోని పల్లవి రెస్టారెంట్‌లో గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెస్టారెంట్‌లోని ఫర్నిచర్, వంటసామగ్రి అగ్నికి దగ్ధమయ్యాయి. ఫైర్ ఇంజన్ వచ్చేలోగా స్థానికులు హోటల్ సిబ్బంది నీళ్లుచల్లి మంటలను అదుపు చేశారు. అర్ధరాత్రి అయినా హోటల్ మూసివేయకుండా కార్యకలాపాలు కొనసాగుతుండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో హోటల్‌లో పనిచేసే శ్రీనివాస్ అనే వ్యక్తికి మంటలను ఆర్పుతుండగా గాయాలు కాగా చికిత్స పొందుతున్నాడు. అగ్నిప్రమాదం కారణంగా రూ.5 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు భావిస్తున్నారు.

నేడు కూకట్‌పల్లిలో ఆస్తిపన్ను పరిష్కార వేదికలు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఆస్తిపన్ను పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నారు. మార్చి నెలలో పాత, కొత్త బకాయిలను రాబట్టుకునేందుకు డిప్యూటీ కమిషనర్లు బండి గంగాధర్, భారతి వంశీకృష్ణ ప్రత్యేక దృష్టిసారించారు. గృహ, వ్యాపార, వాణిజ్య సంస్థలకు సంబంధించిన ప్రాపర్టీ ట్యాక్స్‌లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు మార్చిలో ప్రతి శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిళ్ల కార్యాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

టిప్పర్ సీజ్

పేట్ బషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఒక వైపు చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలను కూల్చివేస్తుంది. కొంతమంది తమకేమీ పట్టనట్లుగా చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో మట్టి నింపుతున్నారు. కొంపల్లి పురపాలక సంఘం ఫాక్స్‌సాగర్ చెరువులో ఉన్న ఎఫ్‌టీఎల్ భూమిలో అక్రమంగా మట్టిని గురువారం రాత్రి నింపుతుండటం నిదర్శనం. చెరువులకు కాపలాగా ఉన్న హైడ్రా సిబ్బంది గమనించి టిప్పర్‌ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. హైడ్రా ఈఈ లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని టిప్పర్‌ను సీజ్ చేశారు. మట్టి పోయిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కేసు

● పేట్ బషీరాబాద్ ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు

పేట్ బషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు, అనుమతుల్లేని దాబాలో మద్యం తాగుతున్న వ్యక్తిపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గురువారం రాత్రి పేట్ బషీరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సీఐ విజయవర్ధన్ ఆధ్వర్యంలో బృందాలుగా తనిఖీలు నిర్వహించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కేవీరెడ్డినగర్‌లో, దూలపల్లిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు, గుండ్లపోచంపల్లిలోని ఒక దాబాలో అనుమతుల్లేకుండా మద్యం తాగుతున్న దాబా యజమానిపై కేసు నమోదు చేశారు. దాబాలో బీర్లు ఐదు, దూలపల్లిలో ఏడున్నర లీటర్ల మద్యం, కేవీరెడ్డినగర్‌లో ఎనిమిది లీటర్ల మద్యం సీజ్ చేశారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

నేడు 'పరిష్కార వేదిక'

కుత్బుల్లాపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్నుల సమస్యలను పరిష్కరించేందుకు ఆస్తి పన్నుల పరిష్కార వేదికను జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు తెలిపారు. ఎలాంటి సమ్యలున్నా తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): 11కేవీ మీనాక్షి ఎస్టేట్స్, గాయత్రినగర్ ఫీడర్‌లలో శనివారం విద్యుత్ ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. మీనాక్షి ఎస్టేట్స్ కాలనీ, స్ప్రింగ్‌ఫీల్డ్‌కాలనీ, అంగడిపేట్ గ్రామంలో మధ్యాహ్నం 1.30 నుంచి 2 గంటల వరకు గాయత్రినగర్, గోదావరిహోమ్స్‌లలో మధ్యాహ్నం 2 నుంచి 2.30 గంటల వరకు విద్యుత్ ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మేడ్చల్‌కు వెళ్తుండగా ప్రమాదం

● గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి


ప్రకాష్ సాహు (ఫైల్)

పేట్‌బషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఓ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశాకు చెందిన ప్రకాష్ సాహు(25) మూడేళ్ల క్రితం వలస వచ్చి మేడ్చల్ దేవరయంజాల గ్రామం మల్లన్న కాలనీలో నివాసముంటున్నారు. కూలీ పని చేసుకొని జీవిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం మల్లన్న కాలనీ నుంచి మేడ్చల్‌కు టీవీఎస్ ఎక్సెల్‌పై వెళ్తుండగా మార్గ మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో సాహుకు తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. సాహు బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి పోలీసులు తరలించారు.


ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

● మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన

కుత్బుల్లాపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న కార్పొరేటర్ ఎం.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు శంకరయ్య, జగద్గిరిగుట్ట ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ వేణు యాదవ్, కస్తూరి బాలరాజు, సంతప్‌మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్, ఎండీ గౌస్, నరేందర్‌రెడ్డి, కమలాకర్ తదితరులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారి సొంత పూచీకత్తులపై విడుదల చేశారు.

వివేకానందనగర్‌లో అగ్నిప్రమాదం

● రెస్టారెంట్‌లో గ్యాస్ లీకై ఎగసిపడిన మంటలు
● ఫర్నిచర్, సామగ్రి దగ్ధం



హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని ఓ రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గురువారం అర్ధరాత్రి పల్లవి రెస్టారెంట్‌లో గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెస్టారెంట్‌లోని ఫర్నిచర్, వంటసామగ్రి అగ్నికి దగ్ధమయ్యాయి. ఫైర్ ఇంజన్ వచ్చేలోగా స్థానికులు హోటల్ సిబ్బంది నీళ్లుచల్లి మంటలను అదుపు చేశారు. అర్ధరాత్రి అయినా హోటల్ మూసివేయకుండా కార్యకలాపాలు కొనసాగుతుండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో హోటల్‌లో పనిచేసే శ్రీనివాస్ అనే వ్యక్తికి మంటలు ఆర్పుతుండగా గాయాలయ్యాయి. అగ్నిప్రమాదం కారణంగా రూ.5 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు భావిస్తున్నారు.

సంబురంగా హోలీ

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, మార్చి14(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం హోలీ వేడుకలను ప్రజలు ఆనందంగా జరుపుకొన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపల్, కుత్బుల్లాపూర్ , గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో చిన్నాపెద్ద, యువత రంగులు పూసుకొని సంబురాలు చేసుకున్నారు. చౌరస్తాలు, ప్రధాన కూడళ్లలో పలువురు చిందులు వేయగా సందడి వాతావరణం నెలకొంది.


పద్మానగర్ ఫేజ్-2 రోడ్ నంబరు22లోని వాగ్దేవి అపార్ట్‌మెంట్ వద్ద చిన్నారుల కేరింతలు


హెచ్ఏఎల్ కాలనీలో నిర్వహించిన హోలీ వేడుకల్లో గెలుపు చిహ్నం చూపుతున్న టెన్త్ విద్యార్థినులు


బౌరంపేటలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి తదితరులు


ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో బీజేపీ నాయకులు ఎంఎస్ వాసు తదితరులు


జగద్గిరిగుట్ట.. వేడుకల్లో జేకే శేఖర్ యాదవ్


రాఘవేంద్రకాలనీ సందడి చేస్తున్న కాలనీ వాసులు


బాపునగర్‌లో రంగు పూస్తున్న చిన్నారి


వేడుకల్లో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య తదితరులు


వేడుకల్లో సుభాష్‌నగర్ కార్పొరేటర్ హేమలతసురేష్‌రెడ్డి



పిల్లలతో రంగు పూయించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రాజు


సారెగూడెంలో వేడుకల్లో చిన్నారులు


సూరారం రాజీవ్‌గృహకల్పలో ..


సూరారం కాలనీలో యువతులు...

సుర్రుమంటున్న సూరీడు



● ఎండదెబ్బకు ప్రజలు విలవిల
● ఉదయం నుంచే భానుడి సెగలు
● పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
● అల్లాడిపోతున్న వృద్ధులు, చిన్నారులు

ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటలకే సూరీడు తన ప్రతాపం చూపుతున్నాడు. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రజలు కూడా ఇళ్లల్లోంచి బయటికి వచ్చేందుకు జంకుతున్నారు. ఎండ వేడిమికి వృద్ధులు, చిన్నారులు అల్లాడిపోతున్నారు. ఇళ్లల్లో చలువదనం కోసం కుటుంబీకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. బయటికి వచ్చేవారు రక్షణ కవచంగా గొడుగు వాడుతున్నారు. ఇప్పటి వరకు 38.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

షాపూర్‌నగర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): గడిచిన 40 సంవత్సరాలతో పోలిస్తే ఈ యేటా ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు నిప్పుల కుంపటిలా మారాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ వేడిమి అధికం కావడంతో ప్రజలు ఉక్కపోతతో తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని షాపూర్‌నగర్, సూరారం, జగద్గిరిగుట్ట, చింతల్, కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి, కొంపల్లి ప్రాంతాల్లో నిర్మానుష్యంగా మారాయి. వేసవి తీవ్రతను అధిగమించేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. బయటకు వెళ్లేటపుడు వెంట వాటర్ బాటిల్, గొడుగు, తగిన రక్షణ పరికరాలు తీసుకెళ్లాలి. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ఉంటేనే మంచిదని పలువురు నిపుణులు చెబుతున్నారు.

విద్యార్థుల అగచాట్లు

రోజురోజుకూ పెరుగుతున్న ఎండల కారణంగా విద్యార్థులు, పరిశ్రమల్లో విధులు నిర్వహించే కార్మికులు అల్లాడిపోతున్నారు. ఈనెల 21 నుంచి 10వ తరగతి పరీక్షలు ఉండడం, ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు కాలేజీలకు వెళ్ల లేక అవస్థలు పడుతున్నారు.


జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ వద్ద బోసిపోయిన బస్‌స్టాప్



వీరే కాక పరిశ్రమల్లో డ్యూటీలు చేసే కార్మికులు ఎండ వేడిమికి తల్లడిల్లిపోతున్నారు.

ఎండ, ఉక్కపోత.. నివారణ ఇలా

- వీలైనంత వరకు ఇంటి వాతావరణం చల్లగా ఉండేలా చూసుకోవాలి.
- ఎండలోకి తప్పనిసరిగా వెళ్లేవారు సన్‌స్క్రీన్ లోషన్ తప్పక వాడాలి.
- ఫల రసాలు, కొబ్బరినీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది
- రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీరు విధిగా తాగడం మంచిది.


గొడుగులతో యువతులు

- వంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి.
- ఎండలో ప్రయాణించేవారు వెంట గొడుగు, తాగునీరు తీసుకెళ్లాలి
- తీసుకొనే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు పోషకాలు ఉండేలా చూసుకోవాలి
- పిల్లలకు వదులుగా ఉండే కాటన్ దుస్తులు, వేసి బయటకు రాకుండా చూసుకోవాలి.

రక్షణ చర్యలు తీసుకోవాలి



ఎండల తీవ్రత రీత్యా ప్రజలు తగిన జాగత్తలు పాటించాలి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ యేటా ఎండలు ఎక్కువగా ఉంది. వేడిని అధిగమించేందుకు వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తలు పాటించాలి. సాధ్యమైనంత వరకు నివారణ చర్యలు తీసుకోవాలి.

కె. సత్యం, సామాజిక కార్యకర్త

ఆందోళనలో వృద్ధులు



ఎండ తీవ్రతను తట్టుకోవాలంటే పెద్దవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే పెరిగిన వేడి, ఉక్కపోతతో జనం ఏసీలు, కూలర్‌లు, పండ్ల రసాలు, శీతల పానీయాలపై దృష్టి సారిస్తున్నారు.

లక్ష్మణ్‌రావు,
హెచ్ఏఎల్‌కాలనీ వాసి

మురుగు.. పరుగు

● ఉప్పొంగుతున్న డ్రైనేజీలు
● విజృంభిస్తున్న దోమలు
● ఇబ్బందుల్లో కాలనీలవాసులు

పేట్ బషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): మురుగు సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారు జీడిమెట్ల డివిజన్‌లో ఉన్న ఆయా ప్రాంతాల ప్రజలు. కొత్త కాలనీలు, బస్తీలు ఏర్పాటయ్యాయి. అప్పటి జనాభాకు అనుగుణంగా వేసిన మురుగు పైప్‌లైన్‌ల సామర్థ్యం ఇప్పుడు సరిపోవడం లేదు. దీంతో నిత్యం ఏదొక ప్రాంతంలో డ్రెయిన్ పొంగి మురుగు రోడ్డుపై పారుతుంది. దీంతో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు, పాదచారులు జారి పడుతున్నారు. అందులోనే దోమలు వృద్ధి చెందడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

● బృందావన్ కాలనీలోని డ్రైనేజీ కూడా పొంగిపొర్లుతున్నది. ఆ నీరు అంతా గాయత్రినగర్ వరకు చేరుతుంది. రాఘవేంద్రకాలనీ పెట్రోల్ బంక్ వీధిలో పరిస్థితి సైతం ఇదే తరహాలో ఉంది. ఈ ప్రాంతంలోనూ డ్రైనేజీ ఉప్పొంగి రహదారులపై నీరు నిల్వ ఉంటుంది. వాహనాలు ప్రయాణించినప్పుడు పాదచారులపై మురుగునీరు పడి దుస్తులు పాడవుతున్నాయని ఈప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు పారుదలకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


గాయత్రినగర్‌లో పారుతున్న మురుగు

● హై'టెక్' హంగు



గొడుగు నీడలో బొప్పాయి పండ్లు విక్రయిస్తున్న వ్యాపారి మహమూద్

కుత్బుల్లాపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): ఎండ, వర్షం ఏదైనా తట్టుకునేందుకు గొడుగు.. చిన్నపాటి ఎలక్ట్రానిక్ కాంటా.. చీకటి పడితే.. వెలుగులు వెరజిల్లే చార్జింగ్ లైటుతో బతుకు బండి నడుపుతున్నాడు చిరు వ్యాపారి మహమూద్ అలీ. తాను ఉస్మాన్‌గంజ్ వాసి. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ సర్కిల్ సూర్యానగర్‌లో బాలానగర్ నర్సాపూర్ రహదారిపై బొప్పాయి పండ్లను విక్రయిస్తూ ఆంధ్రజ్యోతికి కంటపడ్డాడు. అంతే కాదూ... మారుతున్న టెక్నాలజీని కూడా మంచిగా ఉపయోగిస్తున్నాడు. పండ్లను తూకం వేయడానికి చిన్న డిజిటల్ యంత్రం, చీకట్లో చార్జింగ్ లైట్‌ను ఉపయోగిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు. 'తక్కువ ఖర్చుతోనే ఈ యంత్రాలను, సామగ్రిని కొన్నాను, ఉపాధి కోసం ఈ ప్రయత్నం చేశా. ఈ స్మార్ట్ ఐడియాతో చిరు వ్యాపారం మంచిగా సాగుతుంది. రోజూ రూ.600 లకు సంపాదిస్తాను' అని ఆయన చెబుతున్నాడు.

● చెత్త'శుద్ధి' ఇదేనా?


రైతుబజార్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

షాపూర్‌నగర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): చెత్తపై చిత్తశుద్ధి ఇదేనా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విషయానికొస్తే.. షాపూర్‌నగర్ రైతుబజార్‌కు వెళ్లే రోడ్డులో చెత్త పేరుకుపోయింది. దీంతో దుర్గంధం వెదజల్లుతుంది. ప్రజలు, ప్రయాణికులు ముక్కు పూటలు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తక్షణమే అధికారులు స్పందించి చెత్త తొలగించేందుకు కృషిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

● పొగతో పరేషాన్


చెత్తను తగులబెట్టడంతో కమ్ముకున్న పొగ

కుత్బుల్లాపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్. హెచ్ఎంటీ కాలనీ నుంచి విజయనగర్, భగత్‌సింగ్‌నగర్ వెళ్లే మట్టి రోడ్డులో ప్రజలు నిత్యం చెత్త పడేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా కాలనీల్లో సేకరించిన చెత్తను సైతం అక్కడే డంప్ చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతంలో చెత్త బాగా పేరుకుపోయినప్పుడల్లా నిప్పు పెడుతున్నారు. ఈ క్రమంలో దట్టమైన పొగలు వ్యాపిస్తున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. పొగతో చిన్నారులు, వృద్ధులు ఊపిరి తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు.



సామూహిక కుంకుమార్చనలో మహిళలు

వైభవంగా అష్టలక్ష్మీ హోమం



చంద్రప్రభ వాహనంపై అమ్మవారి ఊరేగింపు

ఖేల్‌కాలనీ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): రుత్వికుల వేద మంత్రాల నడుమ అష్టలక్ష్మీ హోమం నిర్వహించారు. భెల్ టౌన్‌షిప్‌లో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో వైభవంగా జరుగుతున్న మహాలక్ష్మీ హోమంలో భాగంగా శుక్రవారం దేవాలయ యాగశాలలో ప్రధాన అర్చకుడు భార్గవ్ పర్యవేక్షణలో కుంకుమార్చన, అమ్మవారికి పుష్పాభిషేకం, సహస్రనామార్చన జరిగాయి. మూల విగ్రహానికి విశేష మధుఫల రసాభిషేకం, పుష్పార్చన జరిగాయి. యాగశాలలో అష్టలక్ష్మీ హోమం నిర్వహించి, విశేషపూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయంలో ఊరేగించి యాగశాలలో ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం సుగంధ పుష్పాలతో అలంకరించిన చంద్రప్రభ వాహనంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవాలయంలో ఊరేగించారు. సాయంత్రం నిత్యపూజలతో పాటు విష్ణుసహస్రనామ పారాయణం, మంత్రజపం, వాహనసేవ నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం జరిగే చక్రస్నానం, సామ్రాజ్యలక్ష్మీ హోమం, మహాపూర్ణాహుతి, కల్యాణంతో ఉత్సవాలు ముగుస్తాయి.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కన్యకాపరమేశ్వరీ ఆలయ వార్షికోత్సవం

చందానగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి సహిత గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, లలితా దేవి, అభయాంజనేయస్వామి, సత్యనారాయణ స్వామి, నవగ్రహ ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా విఘ్నేశ్వరపూజ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, వాస్తుపూజ, హోమాలు, చండీహోమం, నవగ్రహ హోమం, పంచసూక్త హోమాలు, నిత్యహోమాలు, శివకల్యాణం, పూర్ణాహుతి, మంత్రపుష్పములు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. వీరబొమ్మ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో మూడు రోజులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, ఆలయ ఫౌండర్ చైర్మన్ పోల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సాయిబాబ, అర్చక బృందం పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష పూజలు



పుష్పాలంకరణలో అయ్యప్పస్వామి

చందానగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్ శ్రీ జగద్రాక్షక శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రమైన ఉత్తర నక్షత్ర, పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు చేశారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన అష్ట ద్రవ్య అభిషేకం, పంచామృతాభిషేకాలు అర్చనలు, నీలమల గ్రూప్ భక్తులు సౌజన్యంతో ప్రసాద్‌గురు స్వామి ఆధ్వర్యంలో పూజలునిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని చంద్రమౌశ్వేరస్వామికి, గణపతి స్వామి, సుబ్రహ్మణ్యస్వామి మూర్తులకు కూడ విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చక బృందం ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): మదీనగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాఘవేంద్రమిర్రర్ అపార్ట్‌మెంట్స్, జనప్రియ వెస్ట్‌సిటీ, కృష్ణసాయి ఎన్‌క్లేవ్, మక్తా మహబూబ్‌పేట, ఎంఎనగర్, స్టాలిన్‌నగర్, ప్రశాంత్‌నగర్, ప్రగతిఎన్‌క్లేవ్‌లో విద్యుత్ ఉండదన్నారు.

గోపన్‌పల్లి పరిధిలో...

రాయదుర్గం, మార్చి14 (ఆంధ్రజ్యోతి): గోపన్‌పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 2నుంచి 3.30 గంటల వరకు ఎన్టీఆర్‌నగర్, గోపన్‌పల్లితండా, గోపన్‌పల్లి మంజీర అపార్ట్‌మెంట్స్, 2.30నుంచి 4గంటల వరకు ఆదర్శ్‌నగర్, దూబేకాలనీ, శాంటామారియా స్కూల్‌లో విద్యుత్ సరఫరా ఉండదు.

- బాపూనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2.30 వరకు బాపూనగర్, గోపీనగర్, నెహ్రూనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.
- గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 1నుంచి 5గంటల వరకు జర్నలిస్టు కాలనీ, ఫైర్‌స్టేషన్, నానక్‌రాంగూడ, హనుమాన్ టెంపుల్, ఎస్‌సీ బస్తీ, పద్మశ్రీగార్డెన్, ఐఎల్ఎస్ పార్కు, జేవీ కాలనీ, గౌలిదొడ్డి గ్రామం, కేశవనగర్, జయభేరి ఫేజ్-4, టీఎన్‌జీకాలనీ, కోమరంభీం, శ్రీరామస్కూల్, చర్చి గ్రామం, సుముధుర అపార్ట్‌మెంట్, జయభేరి మెడోస్, జయభేరి ఆరెంజ్ కౌంటి, ఢిల్లీ ఓల్డ్‌స్కూల్, కేంబ్రిడ్జి స్కూల్, ఎల్‌అండ్‌టీ పార్కు, సాయిబాబా ఆలయం, టెలికాంనగర్, జయభేరి ఎన్‌క్లేవ్, ఏపీహెచ్‌బీ కాలనీ, ఓల్డ్‌గచ్చిబౌలి, రాయదుర్గం, మధురానగర్, సాయిఐశ్వర్యయ్య అపార్ట్‌మెంట్స్, ఖాజాగూడ, వీకర్‌సెక్షన్, సెక్రటరీ కాలనీ, ఆర్టీటీసీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

ఆల్విన్‌కాలనీ పరిధిలో..

హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 1నుంచి సాయంత్రం 5గంటల వరకు జయనగర్, విజయనగర్‌కాలనీ, శుభోదయకాలనీ, ఆల్విన్‌కాలనీ, వెంకటేశ్వరనగర్, ధరణినగర్, శివానగర్, సాయినగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ పేరునాయక్ తెలిపారు.



పార్కును పరిశీలిస్తున్న జనసేన పార్టీ నాయకులు

పార్కు బాగుచేసే దెప్పుడో: జనసేన

చందానగర్, మార్చి14(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కులు ఆదరణలేక మూగబోతున్నాయని శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఇన్‌చార్జి మాధవరెడ్డి అన్నారు. నమస్తే శేరిలింగంపల్లి అనే కార్యక్రమంలో బాగంగా శుక్రవారం చందానగర్ సర్కిల్ పరిధిలోని శాంతినగర్ పార్కును నాయకులతో కలిసి పరిశీలించారు. పార్కులలో పిచ్చిమొక్కలు, చెట్లనుంచి రాలిన అక్కుకుప్పలు, బీరు సీసాలతో నిండిపోయింది. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ.. చందానగర్ సర్కిల్ కార్యాలయానికి దగ్గరలో ఉండే పార్కు పరిస్థితి ఇలా ఉంటే దూరంలో ఉండే పార్కుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమౌతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉసిరి శ్రీనివాసరావు, శేషవరపు నిరంజన్‌కుమార్, ప్రదీప్, సరోజ, శ్రీనివాసరావు, సురేష్‌నాయుడు, సాయి, కృష్ణారావు, జనసైనికులు ఉన్నారు.

మునిగి తేలారు..

రంగులు పులుముకొని ఆటపాటలతో చిందులు

- సందడి చేసిన పిల్లలు, యువకులు, పెద్దలు
- అంతటా అంబరాన్నంటిన హోలీ సంబరాలు



ఐటీ కారిడార్‌లో హోలీ సంబరాల్లో పాల్గొన్న యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు



బీహెచ్ఈఎల్‌లో..

శేరిలింగంపల్లి జోన్‌బృందం, మార్చి14(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. వాడవాడలా రోడ్లపైకి వచ్చి వయసుతో సంబంధం లేకుండా చిన్నాపెద్ద యువకులు, మహిళలు, యువత రంగులు పులుముకొని ఆటపాటలతో చిందేసి సందడి చేశారు. మియాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట, కొండాపూర్, కొత్తగూడ, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఖాజాగూడ, గౌలిదొడ్డి, లింగంపల్లి, చందానగర్, నల్లగండ్ల, చందానగర్, రాయదుర్గం, హెచ్‌సీయూ ప్రాంతాల్లో, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, పలువురు కార్పొరేటర్లు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి సంబరాల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్, రోజాదేవి ప్రజలతో కలిసి ఆడిపాడారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండను సైతం లెక్కచేయకుండా డీజే సౌండ్స్‌తో అపార్ట్‌మెంట్స్, గేటెడ్ కమ్యూనిటీలు ఆటపాటలతో హోరెత్తించారు. దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.



వేడుకలో ఆల్విన్‌కాలనీ డివిజన్ నాయకుడు జిల్లా గణేష్‌నేత



కొండాపూర్‌లో హోలీ సంబరాలు



చిన్నారులతో కలిసి హోలీ సంబరాల్లో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



చందానగర్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న మిర్యాల ప్రీతం



శానిటేషన్ సిబ్బందితో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్‌లో హోలీ సంబరాలు

చైన్‌స్నాచర్ అరెస్ట్

- వివరాలను వెల్లడించిన డీసీపీ సురేష్ కుమార్



వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్

హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో ఇంటిముందు వాకిలి ఊడుస్తున్న మహిళను మంచినీళ్లు అడిగి వెనుక నుంచి వెళ్లి గొలుసు చోరీకి పాల్పడిన కేసులో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఉప్పు సాయితేజ (26) మెకానికల్ డిప్లమా చదివి నగరానికి వచ్చి కేపీహెచ్‌బీ కాలనీలో రూమ్‌లో నివాసం ఉంటున్నాడు. గతంలో ఓ ఆటోమొబైల్ కంపెనీలో పనిచేస్తూ వచ్చే జీతం తన విలాసాలకు సరిపోక పోవడంతో మానేసి ర్యాపిడ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్ పథకం వేశాడు. ఈనెల 12న ఉదయం కేపీహెచ్‌బీ కాలనీలో ఓ చోట బైక్ పార్కు చేశాడు. మంకీ క్యాప్ ధరించి రెక్కీ నిర్వహిస్తూ అంజలి అనే మహిళ వాకిలి ఊడుస్తుండగా ఆమె దగ్గరకు వెళ్లి అడ్రస్ కోసం వెతుకుతున్నా, దాహంగా ఉందని నీళ్లు అడిగాడు. నీళ్లు తెచ్చేందుకు లోపలికి వెళ్లిన ఆమె వెనకాలే వెళ్లి మెడలోని చైన్ తెంచుకొని పరుగెత్తి తన బైక్‌లో పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు విజయవాడకు పారిపోయినట్లు పోలీసులు గుర్తించి అక్కడికి వెళ్లి సాయి తేజను అదుపులోకి తీసుకుని అతడి వద్ద తులం బంగారం, ద్విచక్రవాహనం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నాడు. అతడిని రిమాండ్‌కు తరలిస్తున్నామని డీసీపీ తెలిపారు. కేసును 48గంటలో ఛేదించిన కానిస్టేబుళ్లకు డీసీపీ రివార్డులు అందజేశారు.

లిఫ్టు గుంతలో పడి ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

మియాపూర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో నిర్మాణంలో ఉన్న భవనం లిఫ్టు గుంతలో పడి ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రగాయాలతో చికిత్సపొందుతున్న ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురేందర్ (36), కిషన్ (20) మియాపూర్ న్యూహఫీజ్‌పేటలోని ప్రేమ్‌నగర్‌లో నిర్మాణంలో భవనంలో వెంకటేష్ మేస్త్రీ వద్ద పనిచేస్తున్నారు. వీరితో పాటు రామ్‌శంకర్, మహేష్, భరత్ కూడా పనిచేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న భవనం మొదటి అంతస్తులో వారు నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుంచి భవనం లిఫ్టు గుంతలో సురేందర్, కిషన్‌లు పడిపోయారు. సురేందర్ తీవ్ర గాయాలతో కదలలేని స్థితిలో ఉండగా, కిషన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్నేహితులు వీరిని కొండాపూర్‌లోని జిల్లా ఆస్పత్రికి తరలించగా, వైద్యులు సురేందర్ మృతిచెందాడని తెలిపారు. కిషన్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మద్యం మత్తులో గొడవపడి లిఫ్టు గుంతలో పడి మృతిచెందాడా? లేదా ప్రమాదవశాత్తు మృతిచెందాడా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



బేగంపేటకు చెందిన గంశత్‌రౌత్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న బండి రమేష్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బాలానగర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా ఉంటుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బేగంపేటకు చెందిన గంశత్‌రౌత్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 60,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుశుక్రవారం బాలానగర్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, పుష్పమ్మ, అస్లాం, అరుణ్, పర్వేజ్ పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ నియోజక వర్గ అధ్యక్షుడు కర్క నాగరాజుకు సన్మానం

బాలానగర్, మార్చి 14(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా నియమితుడైన కర్కనాగరాజును పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు శేఖర్‌గౌడ్, జిల్లా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు నర్సింహ్మాయాదవ్ ఆధ్వర్యంలో నాగరాజును తమ కార్యాలయానికి ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వెంకట్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నాగరాజును సత్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ఉండేది గేటెడ్ కమ్యూనిటీలో.. అమ్మేది గంజాయి..!

- ముంబయి నుంచి నగరానికి కుష్ గంజాయి తీసుకొచ్చి అమ్మకాలు
- ఇద్దరు అమ్మకం దారులు.. నలుగురు కొనుగోలు దారుల అరెస్ట్

హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): ఈజీగా డబ్బు సంపాదించాలనే ఉద్ధేశ్యంతో ముంబయి నుంచి నగరానికి వచ్చాడు అశిష్‌కుమార్. గంజాయి అమ్ముతూ నగరంలో ఒకసారి పట్టుబడి బెయిల్ పై విడుదలయ్యాడు. కుటుంబంతో కలిసిఉంటే మారుతాడని భావించిన తల్లిదండ్రులు ముంబయి నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చి అతనితో కలిసి ఉంటున్నా అతని ప్రవర్తన మారలేదు. తీరు మార్చుకోకుండా తిరిగి అదే బాటపట్టి గంజాయి సేవించడంతో పాటు అమ్మకాన్నే వృత్తిగా ఎంచుకున్నాడు. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో పేరొందిన గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటూ గంజాయి కావాల్సిన వాళ్లను అక్కడికే పిలుచుకుని అమ్మకాలు సాగిస్తున్నాడు. ముంబయిలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై మౌనికారెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. తెలుసుకున్న ఆశిష్‌కుమార్(29), కట్టెంపూడి సాత్విక్(20)లు పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ఒక జ్యూట్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో భద్రపరిచిన కుష్ గంజాయిని డబ్బాలో గంజాయి అమ్మకం ద్వారా వచ్చిన రూ.7500 నగదు స్వాధీనం చేసుకున్నారు. అశిష్‌కుమార్‌ను పోలీసులను విచారించగా అతడికి గంజాయి సేవించే అలవాటు ఉందని, దాని కోసం ముంబయ్‌లో అమ్మేవారితో సంబంధాలు ఉండటంతో గంజాయి విక్రయాలు చేస్తూ, నగరంలో ఒకసారి పట్టుబడి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అశిష్ భవిష్యత్ కోసం కుటుంబం హైదరాబాద్ వచ్చి కేపీహెచ్‌బీలో ఉంటున్నారు. ఈనెల 10న తన స్నేహితుడు సాత్విక్‌ను ముంబయ్‌కు పంపి 260 గ్రాముల కుష్ గంజాయి, 1100 గ్రాముల గంజాయి తెప్పించాడు. దాన్ని చిన్నచిన్న ప్యాకెట్లుగా మార్చి గురువారం తెలిసిన కొంతమంది యువకులుకు అమ్మేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అశిష్, సాత్విక్‌ను అదుపులోకి తీసుకున్న సమయంలో గంజాయి కొనేందుకు పెరాల రాహుల్, పెరల ప్రత్యూష్, అబ్రార్‌ఖాన్, జైబుడ్డేలే అక్కడకు రాగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 260గ్రాముల కుష్ గంజాయి. 1100గ్రాముల గంజాయి, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం.. ఏసీపీ

గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అమ్మేవారు చట్టం నుంచి తప్పించుకోలేరని, వీటిని వినియోగించేవారిపై నిత్యం నిఘా ఉంటుందని, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇప్పుడు దొరికిన కుష్ గంజాయి అమెరికా నుండి దిగుమతి చేసుకుని మరీ అమ్మకాలు చేస్తున్నారన్నారు. దీని విలువ మామూలు గంజాయి కంటే చాలా ఎక్కుగా ఉంటుందని, కుష్ గంజాయి గ్రాము రూ.3000పైనే ఉంటుందని, పట్టుబడిన గంజాయి విలువ రూ.10లక్షలు ఉండవచ్చునని ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మియాపూర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్, మాధవనగర్‌కు చెందిన రాఘవేందర్‌రావు (60), భార్య విజయలక్ష్మీతో కలిసి దీప్తిశ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. వీరి కుమార్తెలు కాలనీలో విజయ స్వగృహఫుడ్స్ నిర్వహిస్తారు. ఈ క్రమంలో రాఘవేందర్‌రావు మనుమడి పుట్టిన రోజు కావడంతో సాయంత్రం వేడుకల కోసం కుటుంబ సభ్యులు మధ్యాహ్నం షాపింగ్‌కు వెళ్లారు. రాఘవేందర్‌రావును రమ్మనికోరగా తాను రాను.. ఇంట్లోనే ఉంటానన్నాడు. సాయంత్రం సమయంలో కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా బెడ్‌రూమ్‌లో లోపలి డోర్ వేసివుంది. ఎంతకీ తలుపు తీయకపోవడంతో కిటికీలోనుంచి చూడగా రాఘవేందర్‌రావు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే వారు తలుపులు బద్ధలుకొట్టి చూడగా అప్పటికే మృతిచెంది ఉన్నాడు. వెంటనే మియాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఒక యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం పేట్‌బషీరాబాద్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిషాకు చెందిన ప్రకాష్ సాహు(25) మూడేళ్ల క్రితం వలస వచ్చి మేడ్చల్ దేవరయంజాల గ్రామం మల్లన్న కాలనీలో ఉంటూ కూలీపని చేసుకుంటున్నాడు. శుక్రవారం సాయంత్రం మల్లన్నకాలనీ నుంచి మేడ్చల్‌కు టీవీఎస్‌పై వెళుతుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తల, శరీర అవయవాలకు బలంగా గాయాలవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.



రెస్టారెంట్‌లో ఎగిసి పడుతున్న మంటలు

రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం

హైదర్‌నగర్, మార్చి14 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని ఓ రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గురువారం అర్ధరాత్రి వివేకానందనగర్‌లోని పల్లవి రెస్టారెంట్‌లో గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెస్టారెంట్‌లోని ఫర్నిచర్, వంటసామగ్రి అగ్నికి దగ్ధమయ్యాయి. ఫైర్ ఇంజన్ వచ్చేలోగా స్థానికులు హోటల్ సిబ్బంది నీళ్లుచల్లి మంటలను అదుపు చేశారు. అర్ధరాత్రి అయినా హోటల్ మూసివేయకుండా కార్యకలాపాలు కొనసాగుతుండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో హోటల్‌లో పనిచేసే శ్రీనివాస్ అనే వ్యక్తికి మంటలు ఆర్పుతుండగా గాయాలయ్యాయి. అగ్నిప్రమాదం కారణంగా రూ.5 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు భావిస్తున్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

- జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన

కుత్బుల్లాపూర్, మార్చి 14 (ఆంధ్రజ్యోతి) : బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు శంకరయ్య, జగద్గిరిగుట్ట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్, కస్తూరి బాలరాజు, సంతప్‌మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్, ఎండీ గౌస్, నరేందర్‌రెడ్డి, కమలాకర్ తదితరులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారి సొంత పూచీకత్తులపై విడుదల చేశారు.

రేపు గచ్చిబౌలి స్టేడియంలో 5కే రన్

గచ్చిబౌలి, మార్చి14 (ఆంధ్రజ్యోతి): అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో 5కే రన్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీ. మధుయాష్కి గౌడ్ పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రాపర్టీ పరిష్కార వేదికను వినియోగించుకోండి

గచ్చిబౌలి, మార్చి14 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్నులు చెల్లించే వారికి ఏ సమస్యలు ఉన్నా ప్రాపర్టీ పరిష్కార వేదికలో పరిష్కరించుకోవచ్చని శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ముకుంద్ రెడ్డి తెలిపారు. వేదిక శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాని పిలుపునిచ్చారు.